జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761


epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

గురువారం | 6-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 503 పేజీలు: 4 వెల: రూ.7

## ఉమెన్ క్రికెట్ టీమ్ స్ఫూర్తితో..

k బాగా చదుకునేందుకు సోదరుడిగా అండగా ఉంటా k తన తల్లి చదివిన కళాశాల ఇది
k ఇదే కళాశాలకు నేను బ్రాండ్ అంబాసిడర్‌ను k కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
k మహిళా కళాశాల విద్యార్థినులతో మంత్రి చిట్‌చాట్ k జిల్లాలో మంత్రి సుడిగాలి పర్యటన
k పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

# బాలికలు ఎదగాలి



**శ్రీకాకుళం, నవంబరు5 (వార్త):** శ్రీకాకుళం నియోజకవర్గంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. నగరంలోని ఉమెన్స్ జూనియర్ కళాశాలలో కొవ్వాడ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సి.ఎస్.ఆర్ నిధులు 99 లక్షలతో నిర్మించిన అదనపు భవన సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం రూరల్ మండలం కళ్లేపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ నిధులు 2కోట్ల అరవై లక్షలతో నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. అంతకుముందు శ్రీకాకుళం ఉమెన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. తన తల్లి చదివిన కళాశాల ఇది అని.. ఇలాంటి కళాశాలకు తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని.. గత మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లోనే స్పష్టం చేసినట్టు తెలిపారు. ఆ హామీకి అనుగుణంగానే ఈ కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు తెలిపారు. 1300 వందల మంది విద్యార్థులు గల ఈ కళాశాల రాష్ట్రంలోనే 3వ అతి పెద్దది అని గుర్తు చేశారు. ఈ స్థాయి వైభవం ఉన్నా.. వసతుల లేమి తనను కలవరపెట్టిందని తెలిపారు. విద్యార్థులకు సరిపడా భవనాలు లేక ఇన్నాళ్ళు ఇబ్బందులు పడ్డారని, ఇకపై ఆ సమస్య ఉండదని తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రౌండ్, వ్యాయామ ఉపాధ్యాయ కొరత సమస్యలు కూడా త్వరలోనే తీర్చుతామన్నారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందాలి అంటే పరిశ్రమలు, ఇండస్ట్రీతో పాటు సమానంగా యువత విద్య విషయంలో కూడా విశేషంగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థినిలు ఇంటర్ తర్వాత కూడా ఉన్నత విద్యను కొనసాగించాలని కోరారు. ఇందుకు తోడ్పాటుగా ఓ సోదరుడిగా తానున్నానన్న భరోసాను కేంద్ర మంత్రి ఇచ్చారు. క్రికెట్ ప్రపంచకప్‌ను సాధించిన ఇండియన్ ఉమెన్ క్రికెట్ టీమ్ ఇచ్చిన స్ఫూర్తితో దేశంలో విద్యార్థినిలు ముందుకు సాగాలని.. అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ కళాశాలలో భవనాల లోటును గమనించి కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రం ఆర్థిక సహాయంతో ఐదు అదనపు భవనాలను నిర్మించడమైనదన్నారు. కళాశాలలో ల్యాబ్ మరో ఐదు అదనపు భవనాలు అవసరం ఉందన్నారు. ఇదే ప్రాంగణంలో వివిధ వసతి భవనాలు ఉన్నాయని, ఇక్కడ సిసి కెమేరాలు, సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కళాశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్మీడియట్‌కు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో ల్యాబ్ కొరత, ప్రహరీ సమస్య తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పిఎంజె బాబు, అణు విద్యుత్ కేంద్రం డైరెక్టర్ రవి కుమార్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద గనగల్లవానిపేట

## తీరం పరిశీలన

శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దగనగల్లవాని పేట మత్స్యకార గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. నాగావళి నది సముద్రంలో కలిసే ఈ ప్రాంతంలో తీరం కోతకు గురవుతోందని తెలుసుకున్న మంత్రి అందుకు గల పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. యథావిధిగా ప్రవాహ దిశ ఉండే విధంగా తిరిగి ఏర్పాటు చేసేందుకు ప్రాజెక్ట్‌ను రూపొందించాలని అధికారులను కోరారు. అంతకుముందు పెద్ద గనగల్లవానిపేట తీరం సమీపంలో కేంద్ర ప్రభుత్వ నిధులు కోటి నలభై లక్షలతో నిర్మించనున్న స్టోరేజ్ షెల్టర్ భవనానికి ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్యకారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి
# సమష్టిగా పనిచేస్తున్నాం

k ఇన్ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్
k పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యేలు




**శ్రీకాకుళం, నవంబరు5 (వార్త):** జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించేం దుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని జిల్లా ఇన్ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో వ్యవసాయం, ఉపాధి కల్పన, పరిశ్రమలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశ ప్రారంభంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడారు. పలు శాఖల ప్రగతి నివేదికను గురించి ఆయన సభ్యులకు వివరించారు. వ్యవసాయ శాఖపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పరిష్కరిం చాల్సిన అంశాలను ప్రతి త్రైమాసికానికి నియోజకవర్గాల వారీగా చర్చించి, సమన్వయంతో ముందుకు వెళ్తామని మంత్రి ఉద్ఘాటించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని, డిఆర్సి వరకు వేచి చూడకుండా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్ఎంఈ పార్కు మౌలిక వసతులను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని, ఇంకా నమోదు కాని వితంతు పింఛనులను అర్హులందరికీ వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, కేంద్రం, రాష్ట్రం చెరో రూ.300 కోట్లు కలిపి మొత్తం రూ.600 కోట్లతో పీఎంఈజీపి, సీఎంఈజిపి కార్యక్రమాల ద్వారా ఉపాధి కల్పన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లా మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కొందరు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని, 98 శాతం ఈ-క్రాప్ నమోదు చేశామని స్పష్టం చేశారు. తుఫానులతో నష్టపోయిన ప్రతి రైతుకు తప్పక న్యాయం చేస్తామని, ఈసారి ఏదైనా పంట నష్టం జరిగితే అది యజమాని పేరున కాకుండా కౌలు రైతుల పేరున వేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇకపై రెగ్యులర్‌గా మూడు నెలలకు ఓసారి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ వరదల కారణంగా రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని కోరారు. ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఎం.ఎస్.ఎం.ఈ-పార్క్ అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరగా, పరిశోధన చేయిస్తామని ఇన్ఛార్జి మంత్రి బదులిచ్చారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం ఎంఎస్ఎంఇ పార్క్‌లో భాగంగా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లో గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే పెడుతున్నారని మరి రెండు ఫ్లోర్లు కట్టే అవకాశాల్ని పరిశీలించాలని కోరారు. రణస్థలం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామ స్థాయి సెక్రటేరియట్ సిబ్బందిని సంబంధిత ఎమ్మెల్యేల దృష్టిలో పెట్టకుండా ఓడీ డిప్యూటేషన్ పై వేరొక చోట వేస్తున్నారని దీనివలన సేవలకు అంతరాయం జరుగు తుందని తెలియజేశారు. పలాస శాసనసభ్యులు గౌతు శిరీష అత్యవసరంగా కిడ్నీ హాస్పిటల్ కోసం ప్రత్యేకంగా ఉద్దానం ప్రాజెక్ట్ నుండి పైపులైన్ వేసి నీరు అందించాలని కోరారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు లేవనెత్తిన అటవీ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం పనుల కింద రోడ్లు వేయడానికి అనుమతుల పెండింగ్‌పై స్పందిస్తూ.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్విరాజ్ కుమార్, ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

శ్రీకాకుళం జిల్లా సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో జిల్లా అభివృద్ధి పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు సమర్పించిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.

# శివోహం.. కార్తీకేశ్వరం

k భక్తి, శ్రద్ధలతో కార్తీకపౌర్ణమి k పల్లెల్లో వేడుకగా బూరెల పండగ
k కిటకిటలాడిన శివాలయాలు k వంశధార తీరాన బాలి జాతర ప్రారంభం







**మందస, నవంబరు 5(వార్త):** కార్తీకపౌర్ణమి వ్రతాన్ని భక్తి, శ్రద్ధలతో ఆచరించారు. బుధవారం వేకువజాము నుంచే భక్తులు శివాలయాలకు బారులు దీరారు. సాయంత్రం బూరెలు, మ(రి)ఉడలు, గరికెపూసలు, పూలు, పండ్లు, ధూప, దీప నైవేద్యాలతో కార్తీక పౌర్ణమి వ్రతాన్ని ఆచరించారు. గ్రామాల్లో సంప్రదాయంగా వస్తున్న బూరెలను ఇంటింటికి ప్రసాదంగా అందజేశారు. భక్తులు రావిచెట్ల కింద భోజనాలు చేశారు. రాత్రి వేళ భజనలు, పురాణ కాలక్షేపంతో భక్తులు గడిపారు.

**జలుమూరు:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బాలి జాతర వంశధార నది తీరాన ప్రారంభమైంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వంశధారలో తెప్పల్లో దీపాలు వెలిగించి వదిలారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఈ బాలియాత్రలో పాల్గొని పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా బాలి యాత్ర నిర్వహణ కమిటీ ప్రతినిధులు డాక్టర్ రామ్మోహన్ రావు, డాక్టర్ జీవితేశ్వరరావు ఏర్పాట్లు చేశారు. శ్రీ ముఖలింగేశ్వర స్వామి అనువంశిక అర్చకులు, దేవస్థానం అర్చక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నాయుడుగారి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కేజీబీవీల్లో సోలార్ ఏర్పాటు

k వెంటనే ప్రతిపాదనలు పంపించండి
k సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

**శ్రీకాకుళం,నవంబరు5(వార్త):** జిల్లాలోని అన్ని కేజీబీవీలకు సోలార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఏపీసీ శశిభూషణ్‌ను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ స్కూల్స్, కేజీబీవీలకు సంబంధించి మరమ్మతులపై సమావేశం నిర్వహించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ యశోదలక్ష్మి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు రెసిడెన్షియల్ స్కూల్స్ మరమ్మతులకు అంచనాలు తయారు చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. తొమ్మిది రెసిడెన్షియల్ స్కూల్స్‌కు మరమ్మతులకు కోటి రూపాయలు అంచనాలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఏయే గురుకులంలలో ఇంకా సమస్యలు ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్స్‌ను కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 25 కేజీబీవీలు ఉన్నట్లు ఎపిసి శశిభూషణ్ చెప్పారు. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, కేజీబీవీల పై ఫోర్లకు పిల్లలు ఎవరూ వెళ్లకుండా గేట్లు ఏర్పాటు చేసి తాళాలు వేయాలని ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రవి కుమార్, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ యశోద, గురుకులం ప్రిన్సిపాల్స్ కెజిబివి ఎపిసి శశిభూషణ్, కెజిబివిల ప్రిన్సిపాల్స్, డబ్ల్యు ఐడిసి, ఎపి ఎస్ డబ్ల్యుఆర్ఈఐఎస్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపీబీసీసీఎఫ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'దాసరి' బాధ్యతల స్వీకరణ



**మందస, నవంబరు 5(వార్త):** తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావుయాదవ్ ఆంధ్రప్రదేశ్ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల నియమితులయ్యారు. కాగా, ఆయన ఏపీబీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా విజయవాడలోని బీసీ భవన్ లో చైర్మన్ రెడ్డి అనంతకుమారి, పెదన శాసనసభ్యుడు కాగిత కృష్ణప్రసాద్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాతారావుయాదవ్ మాట్లాడుతూ నా ఉన్నతికి ప్రోత్సాహం అందించిన మా శాసన సభ్యురాలు గౌతు శిరీషమ్మ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి కృతజ్ఞతలు తెలిపారు.

# కడుములో ఇసుక అక్రమ రవాణాకు చెక్..!




**కొత్తూరు, నవంబరు 5(వార్త):** కొత్తూరు మండలంలోని కడుము గ్రామంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు అధికారులు ప్రజలతో కలసి కఠిన చర్యలు ప్రారంభించారు. ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగించే రహస్య మార్గాలను గుర్తించిన అనంతరం, తహసీల్దార్ కె. బాలకృష్ణ ఆధ్వర్యంలో జేసీబీ ద్వారా భారీగా లోతైన ట్రెంచ్ (కందకం) తవ్వించి మార్గాన్ని మూసివేశారు. ఈ చర్యతో ఇసుక మాఫియాకు గట్టి హెచ్చరిక లభించగా, గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక తరలింపులు తాత్కాలికంగా పూర్తిగా నిలిచిపోయాయి. కడుము గ్రామానికి సమీపంలోని నదీ పరివాహక ప్రాంతం నుండి కొంతకాలంగా రాత్రివేళల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపులు జరుగుతున్నాయి. వీటివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటం, రహదారులు దెబ్బతినడం, భూగర్భజల మట్టాలు తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు గ్రామ పంచాయతీ, రెవెన్యూ, పోలీసు అధికారులు, స్థానిక ప్రజలు సమన్వయంతో ముందుకు వచ్చారు. వారి సహకారంతో ప్రధాన రహస్య మార్గంలో ట్రెంచ్ తవ్వడం ద్వారా వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడ్డాయి. తహసీల్దార్ కె. బాలకృష్ణ మాట్లాడుతూ, "అక్రమ ఇసుక రవాణాలో ఎవరైనా రాజకీయ ముసుగులో పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవు. భారీ జరిమానాలు, కేసులు నమోదు చేయబడతాయి. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతాం," అని హెచ్చరించారు. అధికారుల ఈ చర్య పట్ల కడుము గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని, అధికారుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకున్న 'జనసేన'



**మందస, నవంబరు 5(వార్త):** అగ్ని బాధితులను 'జనసేన' ఆదుకుంది. పాపం.. ఆ గిరిజనులు పురిగుడిసెలతో పాటు సర్వస్వం కోల్పోయారు. ఈ తరుణంలో సమాచారం తెలుసుకున్న జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ కుమార్ పాణిగ్రాహితో పాటు మందస నాయకులు గిరిజనులకు సాయమందించారు. మందస మండలంలోని బుడారిసింగి పంచాయతీ సవరపద్మాపురం కాలనీకి చెందిన నలుగురు గిరిజనులు ఇంటిలో లేని సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో కట్టు బట్టలతో మాత్రమే మిగిలారు. దీంతో అగ్ని ప్రమాద బాధితులను జనసేన నాయకులు పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసు కున్నారు. కాలిపోయిన ఇళ్లను పరిశీలించారు. నగదు, వస్తు సామగ్రి, ఇళ్లు కాలి బూడిదైన కుటుంబాలు జరిగిన ఘోరాన్ని బాధితులు వారికి వివరించారు. బాధితులందరికీ పక్కా గృహాలు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం బాధితులకు నిత్యావసర సరుకులు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్ కుమార్ పాణిగ్రాహితో పాటు మందస నాయకులు దున్న హరికృష్ణ, బమ్మిడి మహేష్, రమణ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో చైతన్యానికి 'సంకల్పం' దోహదం




**మందస, నవంబరు 5(వార్త):** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కుంటికోటలో గల కె.నారాయణ హై స్కూల్‌లో 'సంకల్పం' పేరుతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాశీబుగ్గ రూరల్ సీఐ ఎం.తిరుపతి రావు ముఖ్య అతిథిగా, మందస ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్, ట్రైనీ ఎస్ఐ టి.వెంకటేశ్ అతిథులుగా హాజరయ్యారు. సీఐ తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో పాటించాల్సిన క్రమశిక్షణ, భవిష్యత్తు పట్ల కలిగి ఉండాల్సిన అవగాహనపై విలువైన సూచనలు అందించారు. సొంత కాళ్ల మీద నిలబడితేనే సమాజంలో గౌరవం, మర్యాద లభిస్తాయని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ కెరీర్‌పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గర్వపడేలా ఎదగాలని సూచించారు. మందస ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ డ్రగ్స్ వలన జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో వివరించి, విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ప్రభావితమవకుండా బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం, క్రమశిక్షణ, బాధ్యత గల పౌరసత్వంపై అవగాహనను పెంపొందించింది. కార్యక్రమంలో కె.నారాయణ హైస్కూల్ యాజమాన్యం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## కర్ణాటకలో సత్తా చాటిన హాసిని

### -అండర్-14 జాతీయ కబడ్డీ టోర్నమెంట్‌లో కప్ కైవసం






**మందస, నవంబరు 5(వార్త):** కబడ్డీ, క్రికెట్ తదితర పోటీల్లో బాలికలు రాణిస్తు న్నారు. కబడ్డీ పోటీలకు నిలయమైన ఉద్దానం ప్రాంతం.. మందస మండలంలోని నారాయణపురం పంచాయతీ మల్లేనవారిపేట గ్రామానికి చెందిన మల్లేన హాసిని కర్ణాటక రాష్ట్రంలో తన సత్తా చాటింది. మల్లేన దేవరాజు, గౌతమిల కుమార్తె మల్లేన హాసిని కబడ్డీ పోటీలో కప్ కైవసం చేసుకుంది. కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లా, కూడతినిలో జరిగిన అండర్-14 జాతీయ కబడ్డీ టోర్నమెంట్ లో హాశిని కెప్టెన్ గా తన జట్టుతో పాల్గొని, ఫైనల్లో తన జట్టు విజేతగా నిలవడానికి ముఖ్య కారణం అయ్యింది. హాశిని తనదైన శైలిలో ఆటను మొదలు పెట్టి జట్టుకు వెన్నెముకగా నిలుస్తూ, మంచి ప్రతిభ చూపించింది. ఈ సందర్భముగా ఉద్దానం ప్రజలు హాసినిని మరెన్నో శిఖరాలను అవరోధించాలంటూ అభినందనలు తెలిపారు.

## తుఫాన్ బాధిత మత్స్యకారులకు రేషన్ పంపిణీ

**ఇచ్ఛాపురం, నవంబరు 4(వార్త):** ఈదుపురం, బూర్జపాడు పంచాయతీ లలో మత్యాకారులకు మోంతాతుపాన్ కారణంగా భాదితులకు మత్యకారులకు ఉచితం గా ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. డిప్యూటీ తహశీల్దార్ సంతోష్ కుమార్, కూటమి నేతలు ఎల్ పద్మనాభం, దక్కత ఢిల్లీరావు, డి కామేశ్వరరావు, పి.బాబ్జీ, ఎస్ .సహదేవ్, ఎం సూర్యనారాయణ, డి.రామరావు, బి.రాజేంద్ర ప్రసాద్, యు.శంకర్ నారాయణ, కామరాజు, ఎ.ఈశ్వరరావు, యువరాజు, క్షేత్రవాసి, భాస్కర్, పురుషోత్తం , త్రినాథ బెహరా, పురుషోత్తం, నీలాద్రి పాల్గొన్నారు.



# ప్రాజెక్టుల పురోగతిపై పీయూసీ సమీక్ష

### -చైర్మన్ అధ్యక్షతన అమరావతిలో సమావేశం

### -పలాస ఎమ్మెల్యే శిరీష హాజరు



**పలాస, నవంబరు 5(వార్త):** రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ల ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పురోగతిపై అమరావతిలో రాష్ట్ర పబ్లిక్ అండర్టేకింగ్స్ కమిటీ (పీయూసీ) చైర్మన్, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్, తదితర సంస్థల పనులు, ఆర్థిక లావాదేవీలు, ప్రాజెక్టుల పురోగతిపై ఆయా ప్రభుత్వ సంస్థల పనితీరును క్షుణ్ణంగా విశ్లేషించారు. ఈ సమీక్ష సమావేశానికి పీయూసీ కమిటీ సభ్యురాలిగా వ్యవహరిస్తున్న పలాస ఎమ్మెల్యే, గౌతు శిరీష హాజరై పలు సలహాలు, సూచనలనందించారు. సంబంధిత సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొని ప్రస్తుత పనుల స్థితిగతులపై సమగ్ర నివేదికలను సమర్పించారు. ప్రజల అవసరాలకనుగుణంగా సంస్థల కార్యకలాపాలు సమర్థంగా సాగాలని పీయూసీ సూచించింది. పారదర్శకత, సమయపాలన, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదా కోరింది. ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తయ్యే క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించింది. సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీ జరగగా, త్వరితగతిన పెండింగ్ ప్రాజెక్టులను పూ చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కీల నిర్ణయం తీసుకుంది.

# ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



**పలాస, నవంబరు 5(వార్త):** కార్తీక పౌర్ణమి హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, విశేషమైన రోజు. ఇది శివుడు, విష్ణుమూర్తి ఇద్దరికీ ప్రీతికరమైన దినంగా భావించబడుతుంది. కార్తీక పౌర్ణమి విశిష్టతకార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని "త్రిపుర పూర్ణిమ", "దేవ దీపావళి" అని కూడా పిలుస్తుంటారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ దీపారాధన చేయలేకపోయినా, పౌర్ణమి రోజున తప్పకుండా దీపాలు వెలిగించాలి. అరటి దొప్పల్లో, దివ్వెలు నదిలో వదిలే సంప్రదాయం కలదు. ఈ విధంగా కార్తీక పౌర్ణమి ఎంతో మహిమాన్వితమైన, పుణ్యప్రదమైన, సంప్రదాయసంపన్నమైన హిందూ పర్వదినంగా జరుపుకుంటారు. శివపార్వతులకు భక్తులు శక్తి మేరకు పూజలు చేశారు. శివపార్వతులకు ఇష్టమైన మర్రి ఊడలు, ధాన్యంకుడ్డ, పత్రిలు, పిండివంటలతో పూజించి ధూప దీప వైద్యాలతో ముక్కులు చెల్లించుకున్నారు. కార్తీక పౌర్ణమి పూజ చేస్తే భక్తులకు తమ కోర్కెలు తీరుతాయని విశ్వాసం. మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పం, తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలను దానం చేయడం గొప్ప పుణ్యంగా భావిస్తున్నారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తి, చిత్తశుద్ధితో విస్తృతంగా ఉపవాసాలు, కథా పారాయణలు, అధికారిక పూజలు జరుగుతాయి. కార్తికేయుడు తారకాసురుని సంహారం చేసిన విజయోత్సవానికి గుర్తుగా ఈ పర్వదినాన్ని ఆదరించారు.

ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా చేసే పవిత్ర ఆచారాలు, దీపోత్సవాలు శాంతి, సంపద, సుఖ సిద్ధికి దోహదపడతాయని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి.

## నాణ్యత లోపించకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

### - పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు



**పలాస, నవంబరు 5(వార్త):** అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు జరిపించాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కెటి రోడ్లో క్రిస్టియన్స్ స్మశాన వాటికకు కాంపౌండ్ వాలు, గేటు 7,5%శీ% లక్షలతో నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగవంతంగా నాణ్యతా ప్రమాణాలు పాటించి చేయించవలసిందిగా, విశాలవంతమైనదిగా గేటు డోర్ లను తయారు చేయాలని ఆదేశించారు. ఈ పాలకమండలిలో ఐదు స్మశాన వాటికలకు 15 ఫైనాన్స్ నిధులతో కాంపౌండ్ వాల్సు ఏర్పాటు చేయడమైనది ఒకటి సూది కొండ, రెండు ఉదయపురం, 3 పురుషోత్తపురం, నాలుగు కాశీబుగ్గ క్రిస్టియన్ స్మశాన వాటిక, తాళభద్ర తదితర మున్సిపల్ స్మశాన వాటిక లను కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేశామని చెప్పారు. లక్షలాది రూపాయలతో నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పలాస మున్సిపాలిటీ సుందరంగా తీర్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేష్, రామారావు. కాసిం తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 20 మేకల మృతి





**సరుబుజ్జిలి, నవంబరు 5(వార్త):** ఇసకలపాలెంలో వీధి కుక్కల దాడిలో యాదవ కులానికి చెందిన కొయ్యాన ఎర్రయ్య మేకలు మృత్యువాత పడ్డాయి బుధవారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో సుమారు ఎనిమిది కుక్కలు మేకల మంద ఉన్న ప్రాంతంలో ప్రవేశించాయి ఎర్రయ్య సుమారు 100మేకలను మేపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు తన సంపాదన మొత్తం మేకల మీదే ఆధారపడి ఆస్తిగా భావించుకొని జీవనం సాగిస్తున్న సమయంలో కుక్కల రూపంలో భారీ నష్టం వాటిలిందని కుటుంబ సభ్యులు బోరన విలపిస్తున్నారు ఎర్రయ్య కుమారులుఒకరు దివ్యాంగుడు మరొకరు విశాఖపట్నంలో కూలి పని చేసుకుంటుండగా తాను మేకల మంద మేపుకుంటూ కుటుంబ ఆస్తిగా చూసుకుంటున్నారు అటువంటి సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం పట్ల భార్యాభర్తలు ఇద్దరూ రోధిస్తున్న తీరు వర్ణాతీతంగా మారింది కుక్కల దాడిలో మృత్యువాత పడ్డ మేకల ఖరీదు సుమారు 3 లక్షల రూపాయల వరకు ఉంటుందని యజమాని తెలియజేశారు స్థానిక సర్పంచ్ పల్లి సురేష్ మేకల మృతిపై బాధితులను ఓదారుస్తూ స్థానిక ఎమ్మెల్యేకూన రవికుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి మేకల మృతి తో నష్టపోయిన కుటుంబానికి ఆదుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు కుక్కల దాడిలో గాయపడిన మిగిలిన మేకలను పెద్ద సవలాపురం గ్రామ సచివాలయ పశు వైద్య అసిస్టెంట్ పరిశీలించడం బాధిత ఎర్రయ్య కుటుంబానికి టిడిపి నాయకులు కోబగాపు జనార్దన రావు ఉపసర్పంచ్ జగదీశ్వరరావు అన్ని విధాల సేవలు అందించడం జరిగింది.

## అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు



**ఇచ్ఛాపురం, నవంబరు 5(వార్త):** ఇచ్ఛాపురంలో వెలసి ఉన్న అయ్యప్ప పంచాయతన దేవాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జామున స్వామివారికి అష్టాదశ అభిషేకములు విశేష హారతులు నిర్వహించారు. సాయంకాలం స్వామివారికి దీపాలంకరణ సేవ స్వర్గీయ దుర్గా గురు స్వామి శిష్యులు ఆశికృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పల్లెల్లో ప్రశాంతతకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి

### -కాశీబుగ్గరూరల్ సీఐ ఎం.తిరుపతిరావు




**మందస, నవంబరు 5(వార్త):** పల్లెల్లో ప్రశాంతత కలిగి ఉండాలని, ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కాశీబుగ్గ రూరల్ సీఐ ఎం.తిరుపతిరావు పిలుపునిచ్చారు. మందస మండలంలోని అంబుగాంలో జరిగిన పల్లెనిద్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కలిసి, మెలసి ఉండే విధానం మళ్లీ రావాలని, పల్లెలు ప్రశాంతతకు పట్టుకొమ్మల్లా పరిఢవిల్లాలని కోరారు. కక్షలు, కార్పణ్యాలు పెంచుకోవద్దని హితవు పలికారు. మహిళలను అగౌరవపరవద్దన్నారు. వారిని గౌరవించాలన్నారు. అదేవిధంగా సైబర్ క్రైం పెరిగిపోతోందని, వాటి మాయలో పడి, ప్రజలు నష్టపోతున్నారన్నారు. గంజాయి వినియోగం, అమ్మకం నేరమని, వాటి జోలికి వెళ్లవద్దన్నారు. ప్రభుత్వం ఆదేశాలను గౌరవించాలన్నారు. పోలీసులు ప్రజలకు స్నేహితులని, సమస్యలు ఏర్పడితే సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.క్రిష్ణప్రసాద్, ట్రైనీ ఎస్ఐ కె.వెంకటేశ్, సిబ్బంది, అంబుగాం గ్రామపెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## ఒడిషా ముఖ్యమంత్రితో సాయిరాజు భేటీ

**ఇచ్ఛాపురం, నవంబరు 4(వార్త):** ఒడిషా పారాదీప్‌లో మై ఫెయిర్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ ఆధ్వర్యంలో ఫైవ్ స్టార్ హెూటల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిషా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్జితో మాజీ ఎమ్మెల్యే వైస్సార్సీపీ నాయకులు పిరియా సాయిరాజు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మై ఫెయిర్ చైర్మన్ దిలీప్ రేను కూడా సాయిరాజ్ కలిశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## భువనేశ్వరికి అంతర్జాతీయ పురస్కారాలపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం

**కోటబొమ్మాళి, నవంబరు 5(వార్త):** లండన్‌లో నిర్వహించిన గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎండీ నారా భువనేశ్వరి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తెలిపారు. ప్రజాసేవ, సామాజిక సాధికారత రంగాల్లో విశిష్టమైన సేవలకు గుర్తింపుగా లభించిన "డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ -2025 అలాగే హెరిటేజ్ ఫుడ్స్ కార్పొరేట్ గవర్నెన్స్‌లో నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలకు అందించిన "గోల్డెన్ పీకాక్ అవార్డు" భువనేశ్వరి నిబద్ధత, విలువలు, పారదర్శకతకు ప్రతీకలన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాలు వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని, ఆ సేవా లక్ష్యంలో భువనేశ్వరి పాత్ర విశేషమని మంత్రి పేర్కొన్నారు. హెరిటేజ్ ఫుడ్స్‌ను నాణ్యత, విశ్వసనీయత కలిగిన సంస్థగా తీర్చిదిద్దడంలో ఆమె చూపిన నాయకత్వం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఈ అవార్డులు నారా భువనేశ్వరి కృషికి వచ్చిన ప్రపంచస్థాయి మన్నన మాత్రమే కాక, మహిళా నాయకత్వానికి స్ఫూర్తిదాయకమైన మైలురాయిగా నిలుస్తాయన్నారు.

# చంద్రబాబూ.. హామీలేమయ్యాయి?

### -వైసీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్

**సరుబుజ్జిలి, నవంబరు 5(వార్త):** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం మండలంలో గొనపాడు పంచాయతీలో ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇష్టానుసారంగా హామీలను ఇచ్చి పదవిలోకి వచ్చాక వాటిని గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం పరిపాలనను పక్కన పెట్టి దాచుకోవడం, దోచుకోవడానికే ఎక్కువ సమయం కేటాయిస్తోందని దుయ్యబట్టారు. చంద్రబాబు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు చేశారా అని విమర్శించారు. ఇసుక, ల్యాండ్, లిక్కర్ వ్యాపారాల కోసం అధిక సమయం కేటాయిస్తున్నారని ఆరోపించారు. అలాగే జగనన్న ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలపై పెద్దపీట వేసి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం సమకూర్చేలా ఘనత ఒక్క జగనన్నకే దక్కిందన్నారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు తీసుకువచ్చిన ఘనత జగనన్నదేనని ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక ఫ్లాప్ షోగా మిగిలిపోయిందన్నారు. 50 సంవత్సరాల పింఛన్ ఎక్కడుందని, మహిళలకు ప్రకటించిన రూ.1500లు ఎప్పుడిస్తారని అంటూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, సర్పంచ్‌లు తిరుపతిరావు రమణ, భద్ర, రామారావు, సూర్యారావు, గోవిందరావు ప్రసాద్, ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో దొంగతనం

### - పోలీసులకు ఫిర్యాదు



**పలాస, నవంబరు 5(వార్త):** రామకృష్ణాపురంలో ఉన్న శ్రీ సత్య సాయి విద్యా విహార్ పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు చోరబడి విలువైన వస్తువులు పోయెనని కరెస్పాండెంట్ మల్లా రామేశ్వర రావు నమస్కరించిఫిర్యాదు బుధవారం ఫిర్యాదు చేశారు. శ్రీ సత్య సాయి విద్యా విహార్, రాసుకృష్ణాపురం స్కూల్ కు సంబంధించిన స్థలం సరిహద్దుల గుండా మేము 60 ఐరన్ పోల్స్ అమర్చి ఉన్నాం. తే: 04/11/2025 న ఆ ఐరెన్ పోల్స్ లో 12 పోల్స్ ను ఎవరో కట్ చేసి దొంగిలించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోల్స్ 20 అడుగుల ఎత్తు, 2 అంగుళాల వెడల్పుతో నీలం రంగు పెయింట్ వేసి జెండాలు పైన పెట్టడం జరిగింది. తే:05/11/2025 వ తేదీన మా పాఠశాల సిబ్బంది ఈ విషయాన్ని గమనించారు. దొంగలింప బడ్డ ఈ ఐరన్ పోల్స్ విలువ సుమారు 30,000/-రూపాయలు ఉంటుందని, ట్రస్టు ద్వారా నడుప బడే మా పాఠశాల యొక్క సరిహద్దుల్లో ఉన్న ఐరన్ పోల్స్ దొంగతనం విషయం లో దర్యాప్తు జరిపి మాకు తగిన న్యాయం జరిపించగలరని కోరారు. విషయం తెలుసుకున్న కాశీబుగ్గ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కాశీబుగ్గ ఎస్సై నరసింహమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

## బూటకపు హామీలతో ..
## ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

### -డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య విమర్శ




**నరసన్నపేట, నవంబరు 5(వార్త):** నరసన్నపేట మండలం యారబాడు - వీఎన్ పురం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన రచ్చబండ కార్యకర్తల సమావేశంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, సూపర్ సిక్స్ పేరుతో బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు మరియు కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇస్తామన్నా, ఇప్పటివరకు భర్త చనిపోయిన వితంతువులకు, 60 ఏళ్లు నిండిన వృద్ధులకు కూడా కొత్త పెన్షన్ ఇవ్వని దౌర్భాగ్యుడు అని అన్నారు. ప్రజలతో నమ్మకద్రోహం చేసిన చంద్రబాబు ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, మండల అధ్యక్షులు లుకలాపు రవి, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, సర్పంచ్ ఉంగటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రూ.50 లక్షల మంజూరు

**నరసన్నపేట, నవంబరు 5(వార్త):** సత్యవరంలోని ప్రధాన రహదారిలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు అయ్యాయని ఎంపీపీ అరంగి మురలీధర్ తెలిపారు. బుధవారం మండల ఇంజనీర్ బగ్గు నర్సింగరావుతో కలిసి చేపట్టవలసిన పనులను పరిశీలించారు. మురుగు కాలువలతో పాటు కల్వర్టు సిమెంటు పలకలు వేసేందుకు ఉపాధి నిధులు రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని వివరించారు. ఈ పనులను రేపటి నుంచి ప్రారంభిస్తామన్నారు.



## స్వచ్ఛమైన త్రాగునీరు అందివ్వడమే లక్ష్యం

### -ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా మురుగునీరు శుద్ధి
### -మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు



**పలాస, నవంబరు 5(వార్త):** రానున్న మూడేళ్లలో ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా మురికి నీటిని శుభ్రపరచటమే లక్ష్యంగా పని చేస్తామని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు వెల్లడించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ( ఎన్ జి టి) బెంచ్, న్యూఢిల్లీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి పురపాలక సంఘంలో ఘణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ) కొరకు తీసుకున్న చర్యలపై పూర్తి వివరములు అందజేయమని ఆదేశించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ వారి ఆధ్వర్యంలో వాస్తవ డేటాను సేకరించడానికి బుధవారం రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో విజయవాడలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు రాబోయే 3 సంవత్సరాలలో మురికి నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా శుభ్రపరచడానికి గల అవకాశాలపై వివరాలను పూర్తిగా సహకరించడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని, ఈ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా శుభ్రపరచిన నీటిని చెరువులకు, నదులలోకి విడిచిపెట్టడమే ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానం అని కమిషనర్ తెలియజేశారు. ఈయనతో పాటు శానిటేషన్ ఇంచార్జ్ సూపర్వైజర్ ఉదయ్ పాత్రో తదితరులు ఉన్నారు.

## మాక్ అసెంబ్లీకి ఎంపికైన కాశీబుగ్గ విద్యార్థిని లాల్య



**పలాస, నవంబరు 5(వార్త):** నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో 8, 9, 10వ తరగతులో చదువుతున్న విద్యార్థులకు మూడు స్థాయిలలో పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీకాంత్ లు తెలిపారు. మొదటి స్థాయి: పాఠశాల పరిధి రెండవ స్థాయి: మండల పరిధి, మూడవ స్థాయి: నియోజకవర్గ పరిధిలో ఈ నెల 1న కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో

పలాస మండలం నుండి టి.నవ్య శ్రీ (కాశీబుగ్గ హై స్కూల్) ఆర్.సి హెచ్ లాల్య,( కాశీబుగ్గ హై స్కూల్ ) .సి.హెచ్. షర్మిల,(చిన్నబడాం హైస్కూల్), మందస మండలం నుండి.బి.షాలిని (కేజీబీవీ, మందస), ఎ.అమృత (పిఎస్ పురం హైస్కూల్ ) బి.లాస్య (మందస, హైస్కూల్) వజ్రపుకొత్తూరు మండలం నుండి -.యు.హేమంత్ (నగరంపల్లి హైస్కూల్). డి.పి.భాహిత,( అమలపాడు, హై స్కూల్,), టి.హనీ (గరుడభద్ర హై స్కూల్) మూడు మండలాల నుండి వచ్చిన 9 మంది విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించి వాటిలో మొదటి ముగ్గురికి విజేతలుగా నిర్ణయించారు. వారిని మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. విజేతలు: వివిధ పోటీలలో మొదటి స్థానంను కాశిబుగ్గ హైస్కూల్ లో పదో తరగతి చదువుతున్న ఆర్ సి హెచ్ లాల్య, రెండో స్థానం ను టి. నవ్య శ్రీ, మూడో స్థానంను గరుడ భద్ర హైస్కూల్ కు చెందిన టి. హనీ లు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు ఎస్.మురళి, జె. ఎల్ డైట్ వమరవెల్లి, సిహెచ్ .కృష్ణారావు ప్రధానోపాధ్యాయులు హరిదాసుపురం, బి. ప్రసాద రావు జెఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పలాస, ఎస్.మాధవరావు, బ్రాహ్మణతర్ల హైస్కూల్టి. సతీష్, ప్రభుత్వ పాఠశాల పలాస, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఏ రవి బాబు, మూడు మండలాల మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. కాగా లాల్య ప్రముఖ వైద్యురాలు మేఘన కుమార్తె.

# ప్రతి సమస్య పరిష్కరిస్తాం

### -ఏఎంసీ ప్రతినిధి బైరిసింగి దినకర్

**మెళియాపుట్టి, నవంబరు 5(వార్త):** ప్రతి మారుమూల గ్రామాలలో సైతం గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కరించబడుతుందని పాతపట్నం ఏఎంసీ అధ్యక్ష ప్రతినిధి బైరిసింగి దినకర్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా కానిస్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ టీం వారు ఆయా గ్రామాల్లో సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించిన సమస్యలను పరిష్కరించే క్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో గల కెరసింగి, గూడ తదితర గ్రామాలను బుధవారం నాడు సందర్శించి గిరిజనులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నేతృత్వంలో మండలంలో ప్రతి మారుమూల పల్లెల్లో సైతం గుర్తించిన సమస్యలను పరిష్కరించే దశగా కృషి చేయడం జరుగుతుందన్నారు.

### మా సమస్యలు పరిష్కరించండి

మారుమూల కొండ పై భాగంలో నున్న కెరసింగి, గూడ తదితరు గ్రామాలకు ముందుగా రహదారి సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో జరిగేలా చూడాలని, పెన్షన్స్, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇల్లు మంజూరుతో పాటు ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు పంట నష్టం తదితర వాటిని పరిశీలన చేసి మాకు పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని స్థానిక గిరిజనులు వారికి విన్నవించారు. ఈ సందర్శనలో ఏఎంసి అధ్యక్ష ప్రతినిధి బైరిసింగి దినకర్తో పాటు పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్రావు, మండల పార్టీ అధ్యక్షులు నంబాల వెంకటరావు, ఎంపీటీసీ ప్రతినిధి, డాక్టర్ పైడిరాజు, తెలుగు యువత అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, సీవిఏపీ టీం సభ్యురాలు ఎస్. భారతి, యువకులు, మహిళలు, గిరిజనులు తదితరులు ఉన్నారు.



## అనాథ శవానికి ఎస్ఐ అంత్యక్రియలు



**ఇచ్ఛాపురం, నవంబరు 4(వార్త):** ఇచ్ఛాపురంలో ఓ అనాథ శవానికి అంత్యక్రియలు కంచిలి ఏఎస్ఐ తెలుకుల రామారావు నిర్వహించారు. కోటబొమ్మాలి కర్ణాల వీధికి చెందిన డబ్బిరు నారాయణ పట్నాయక్ (75 ) అనే వృద్ధుడు ఇచ్ఛాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనారోగ్యంతో పడి ఉండడంతో స్థానికులు చికిత్స నిమిత్తం అతన్ని ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయగా మంగళవారం రాత్రి అతను మృతి చెందారు. ఆయనకు ఒక కుమార్తె ఉన్నప్పటికీ వాళ్ళు నిరుపేదలు అయినందున ఆ శవానికి రామారావు తన సొంత ఖర్చులతో అంత్యక్రియలు జరిపించి తన గొప్ప మనసును చాటుకున్నారు. గతంలో ఇచ్ఛాపురం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించి, ఏఎస్ఐగా ప్రమోషన్ వచ్చి బదిలీపై కంచిలి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న రామారావు ఎన్నో అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు.

## ఉపాధ్యాయిని సుజాత సస్పెన్షన్ రద్దు చేయాలి



**మందస, నవంబరు 5(వార్త):** మెళియాపుట్టి మండలంలోని బందపల్లి ఉపాధ్యాయురాలు సుజాత ఎటువంటి తప్పుడు చర్యలకు పాల్పడదని, కావాలనే కొందరు ఉపాధ్యాయ సిబ్బంది సోషల్ మీడియాలో పోస్ట్ చేసి సస్పెన్స్ అయ్యేలా చేసారని ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు సవర జగన్ ఆవేదనను వ్యక్తం చేశారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంఘటన అక్టోబర్ నెలలో జరిగితే ఐటీడీఏ అధికారులు సైతం విచారణ జరిపి సోకాజ్ నోటీసు ఇచ్చారన్నారు. అది అయిందని, ఎప్పుడో తీసిన వీడియో ఇప్పుడు పోస్ట్ పెడితే సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొన్ని ప్రముఖ దినపత్రికలు సైతం ప్రచురించాయని, ఇవే పోస్టులు చూసి ఎటువంటి విచారణ జరగకుండా సస్పెండ్ చెయ్యడం అన్యాయమన్నారు. అసలు ఎప్పుడో జరిగిన సంఘటనను ఇప్పుడెందుకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారో.. పోస్ట్ చేసిన వారిని విచారణ జరిపితే అసలు నిజం బయటకు వస్తుందన్నారు. ఇదే మాదిరి మందస మండలంలోని పట్టులోగాం ఆశ్రమ పాఠశాల లో ఇటీవల కుల దూషణ సంఘటనలో ఆ ఉద్యోగులపై ఎందుకు చర్యలు తీసుకోలేదో అధికారులు చెప్పాలన్నారు. గిరిజనుల ఉద్యోగులకు ఒక న్యాయం.. గిరిజనేతర ఉద్యోగులకు ఇంకో న్యాయమా.. అని ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు జగన్ ఐటీడీఏ అధికారులను ప్రశ్నించారు.

## గ్రామ, బూత్ స్థాయిలో..
## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి



**కోటబొమ్మాళి, నవంబరు 5(వార్త):** కోటబొమ్మాళి మండల మాజీ అధ్యక్షులు మెట్ట తిరుమల రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ప్రవాసి యోజన కార్యక్రమానికి ప్రవాసి యోజన మండల ఇంచార్జ్ గా భారతీయ జనతా యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులందరూ కలిసి అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ఈ మండలంలో ఉండే ప్రతి నాయకుడు బూత్ స్థాయిలో పార్టీ ఎదుగుదలకు కోసం కలిసి పనిచేసి, అందరిని కలుపుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. అనంతరం మండల కమిటీలు బూతు కమిటీలు శక్తి కేంద్ర ప్రముఖుల కమిటీల పై పార్టీ నాయకులతో చర్చించి రాబోవు స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దివాకర్ మెట్ట మన్మధరావు, దుంప ఉమామహేశ్వరరావు, లక్ష్మణరావు గోవిందరావు, మాధవరావు, నరసింహ అప్పుడు, లక్ష్మణ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవరం చెరువులో కార్తీక దీపోత్సవం



**నరసన్నపేట, నవంబరు 5(వార్త):** సత్యవరం వద్ద ఉన్న సూరపువాని చెరువులో కార్తీక దీపోత్సవం ఘనంగా జరిగింది. బుధవారం తెల్లవారుజామున మూడు గంటలకు స్థానిక చెరువుకు చేరుకున్న భక్తులు కార్తీకదీపం చెరువులో విడిచిపెట్టారు. నరసన్నపేట పట్టణంలో చెరువులు కనుమరుగవడంతో దూరంగా ఉన్న సత్యవరం గ్రామానికి వెళ్లి దీపాలను విడిచిపెట్టే పరిస్థితి వచ్చిందని భక్తులు తెలిపారు.

## క్రీడాకారునికి ఆర్థిక సాయం

**ఇచ్ఛాపురం, నవంబరు 4(వార్త):** రాష్ట్ర స్థాయి తైక్వాండో క్రీడ లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు పయనమవుతున్న చెట్ల గిరికి స్థానిక బంగారు వ్యాపారవేత్త చిన్నారి మధు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కోచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయండి

**జలుమూరు, నవంబరు 5(వార్త):** జలుమూరులోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల రహదారి వద్ద ఎటువంటి సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఉపాధ్యాయుడు మెండ రామారావు తెలిపారు.

రహదారి నుంచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

సంబంధిత శాఖకు పలు మార్లు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. సూచికలతో పాటు స్పీడు బ్రేకర్లు ఇక్కడ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



## విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పలాస, నవంబరు 5(వార్త):** విద్యుత్ సరఫరాకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని పలాస డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవ్ సుడికొండ ఫీడర్, 11కేవ్ మొగిలిపాడు ఫీడర్ లో లైన్లు మరమ్మత్తులు కారణంగా విద్యుత్ నిలిపి వేయబడునన్నారు. సూదికొండ, ఇందిరాగాంధీ బొమ్మ నుండి హరిశంకర్ సినిమా హాల్ వరకు, (కె టి రోడ్డు) సాయి కాలనీ ,రోటరీ నగర్, లోబర్ కాలనీ, వివేకానంద కాలనీ, గవర్నమెంట్ ఐటిఐ రోడ్డు ఏరియా, హాయ్ బుల సాయిబుల కలనీ, మదర్ తెరిసా స్కూల్ ఏరియా, పురుషోత్తపురం ఏరియా, రెడ్డిక వీది, బత్తులవీధి, పెద్ద వీది , ఉల్లాస పేట ఉదయపురం, శ్రీనివాసనగర్ బద్దిపోలమ్మ టెంపుల్ ఏరియా, ఎల్లమ్మతల్లి టెంపుల్ ఏరియా పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయండి



**నరసన్నపేట, నవంబరు 5(వార్త):** నరసన్నపేట నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. బుధవారం శ్రీకాకుళంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బొంతు ఎత్తిపోతల పథకం, లిఫ్ట్ ఇరిగేషన్, వంశధార ఆధునీకరణ తదితర పనుల పట్ల ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

## కూటమి పాలనలో
## భక్తుల ప్రాణాలకు భరోసా కరువు

**-కూటమి పాలకుల వైఫల్యం వల్లే**

**కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి గుడిలో దుర్ఘటన**

**-వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు**

**పలాస, నవంబరు5 (వార్త):** కూటమి ప్రభుత్వ పాలనలో దేవాలయాలకు వెళ్లే భక్తుల ప్రాణాలకు భరోసా కరువైందని, పలాస లోని వెంకటేశ్వర దేవాలయం వద్ద ఇటీవల జరిగిన తొక్కిసలాట ప్రమాదంలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోతే, ఆ దుర్ఘటనను రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చేందుకు వైసిపి నేత జోగి రమేష్ ను అరెస్ట్ చేయడం డైవర్షన్ పాలిటిక్స్ కు ఒక నిదర్శనమని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన పలాసలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో భక్తుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి అని, ఈ 18 నెలల్లో ఎంతోమంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని బమ్మిడి దుర్యోధనరావు ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు, సింహాచలం లో గోడకూలి ఏడుగురు మృత్యువాత పడ్డారని, పలాస ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది చనిపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల భద్రతకు, రక్షణకు వినియోగించవలసిన పోలీసులను వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించేందుకు, వేధించేందుకు వినియోగించడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని ఆయన మండిపడ్డారు. కాశీబుగ్గ లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రైవేట్ ఆలయమని చెప్పి కూటమి ప్రభుత్వం తప్పించుకోవాలని చూడడం సరైనది కాదన్నారు. పోలీసులకు ఒక రోజు ముందే సమాచారం ఇచ్చామని ఆలయ నిర్వహకులు చెప్పారని, ఆ వెనువెంటనే వారిచే తనే మాట మార్పించారు అన్నారు. కోటమే ప్రభుత్వంలో ఒక భక్తులకే కాదు మహిళలకు, చిన్నపిల్లలకు ఎవరికి రక్షణ లేదన్నారు. రాష్ట్రంలో ఇన్ని ఘోరాలు, అకృత్యాలు జరుగుతుంటే పోలీస్ శాఖ నిర్వీర్యం అవుతుందన్నారు. రాష్ట్రంలో వరుస దుర్ఘటనలు జరుగు తున్నప్పటికీ, పట్టించుకోకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలతో కూటమి ప్రభుత్వ పాలకులు కాలయాపన చేస్తూ, భక్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్న . వారికి వెంకటేశ్వర స్వామి ఎన్నటికీ క్షమించరని బమ్మిడి దుర్యోధనరావు శాపనార్థాలు పెట్టారు. కార్తీక మాసంలో ఏకాదశి రోజున వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిసి కూడా పోలీస్ యంత్రాంగం స్పందించకపోవడం వల్ల ఈ దుర్ఘటనకు కారణమైందన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. అంతకుముందు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు గోదారి పుష్కరాలు సమయంలో కూడా 29 మంది మరణించారని గుర్తు చేశారు. వరుసగా దుర్ఘటనలు జరుగుతున్నప్పటికీ, వాటి నుంచి పాఠాలు నేర్చుకోకుండా నేలబారు రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం చెందారు. రాజకీయ ప్రయోజనాలకు కోసం తిరుపతి లడ్డులో నెయ్యి కల్తీ చేశారని తప్పుడు ఆరోపణలు చేసి వైయస్సార్సీపి పై బురద జల్లేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. దేవుని రాజకీయాల్లోకి లాగే లబ్ధి పొందాలన్న కుతంత్రాలు చేయడం ఎంత మాత్రం సమర్ధనీయం కాదన్నారు. పలాస సంఘటన విషయంలో 9 మంది భక్తులు మృత్యువాత పడడానికి ప్రభుత్వ బాధ్యత రాహిత్యమేనని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు ఒప్పుకోకుండా పక్కవారిపై నెట్టి వేయడానికి డైవర్షన్ ను ఒక డైరెక్షన్ గా ఎంచుకొని పాలన సాగిస్తుంది అన్నారు. ఈ సంఘటన నుంచి డైవర్షన్ చేసేందుకే మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ అరాచకాలు ఎంతో కాలం సాగవని, ఇలాగే ఉంటే ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని బమ్మిడి దుర్యోధనరావు హెచ్చరించారు.



# శ్రీముఖలింగంలో కోటి దీపాల మహోత్సవం



**జలుమూరు, నవంబరు 5(వార్త):** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో బుధవారం సాయంత్రం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీముఖలింగేశ్వర స్వామివారి సన్నిధిలో ఘనంగా కోటి దీపోత్సవం జరిగింది. వేలాది భక్తులు పాల్గొన్న ఈ వేడుకలు కనులకు ఇంపుగా సాగాయి. కార్యక్రమానికి ముందు వంశధార నదీ తీరంలో హరతులు అందించి, భక్తులు నది లో దీపాలును వధిలి బలి యాత్రను శోభాయమానంగా ప్రారంభించారు. అనంతరం ఆలయంలో దీపాలు వెలిగించి శ్రీముఖలింగే శ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కార్యనిర్వాహక అధికారి ఏడుకొండలు, బాలి జాతర నిర్వాహక కమిటీ అధ్యక్షులు డాక్టర్. జీవితేశ్వరావు మరియు సభ్యులు తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ, అళయ అర్చకులు పాల్గొని భక్తులతో కలిసి దీపాలు వెలిగించారు. సాంప్రదాయ భక్తి, ఆధ్యాత్మికత, వెలుగుల కాంతులతో శ్రీముఖలింగం ఆరాధనామయంగా మారింది.



## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ పాత్ర ప్రశంసనీయం

**- కొనియాడిన వివిధ సంఘాల ప్రతినిధులు**

**. ఘనంగా ఆవిర్భావ వేడుకలు**

**శ్రీకాకుళం/ ఎల్ఎన్ పేట, నవంబర్ 5(వార్త):** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) విజయవంతంగా పనిచేస్తుందని, విలువలు, ప్రమాణాలతో కూడిన పాత్రికేయులను ఈ సంఘం ప్రోత్సహిస్తుందని వివిధ ఉద్యోగ, పౌర సంఘాల ప్రతినిధులు కొనియాడారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్జీవో హెూంలో బుధవారం జరిగిన సభకు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. జర్నలిస్టుల హక్కులు-బాధ్యతలు-చట్టాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చూపిస్తున్న చొరవ, ప్రశంసనీయమన్నారు. పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూల స్తంభం లాంటివని తెలిపారు. రిటైర్డ్ జడ్పీ సీఈవో సురంగి మోహనరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ ఉద్యోగ భద్రత రక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సదాశివుని కృష్ణ, జి.లక్ష్మణరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎం.ప్రసాదరావు, కొమ్ము రమణమూర్తి, బి.వి.రవిశంకర్, జేసీఐ ప్రతినిధులు బెందాళం వరలక్ష్మి, తమ్మినేని ఉషారాణి, మణిశర్మ, లయన్స్ ప్రతినిధులు బాడాన దేవభూషణరావు, వావిలపల్లి జగన్నాథంనాయుడు, సంఘ సేవకులు గంజి ఎజ్రా, జాడ సాయి, ఉర్లాం శివతేజ, బీసీ సంఘాల నేత గద్దెబోయిన కృష్ణ, జర్నలిస్టు సంఘాల ఐక్యవేదిక నేతలు బొడ్డేపల్లి ప్రసాదరావు, ఎస్.జోగినాయుడు, జి.షణ్ముఖరావు, డోల శంకరావు, డోల అప్పన్న, సిహెచ్.నాగభూషణ్, టెంక శ్రీను, రౌతు సూర్యనారాయణ, భేరి చిన్నారావు, పవన్ మణికంత, గురుగుబెల్లి నర్సింగరావు, గంగు మన్మథరావు, బాసూరు సాయి, దుంపల నందికేశ్వరరావు, ఎస్.రాజేష్, బి.శ్యాంసుందర్, బాలు, తిర్లంగి రామకృష్ణ, బి. ఆనంద్, యు. జయకృష్ణ,బి.సింహాచలం, బుచ్చిబాబు, వాసు, జి.మణికంత, గొండు జనార్ధనరావు, వి.రమేష్, రాధాకుమారి, తవిటయ్య, రామకృష్ణతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. తొలుత ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయులు కిల్లాన మోహన్‌బాబు, చౌదరి లక్ష్మణరావు మృతికి సంతాప సూచికంగా మౌనం పాటించారు.




## బాలియాత్ర ఏర్పాట్లను పరిశీలించిన పోలీసులు



**జలుమూరు, నవంబరు 5(వార్త):** శ్రీముఖలింగంలో ఈనెల 9న జరగబోయే బాలియాత్రకు సంబంధించి ఏర్పాట్లను పోలీసులు సమీక్షించారు. నరసన్నపేట సీఐ ఎం. శ్రీనివాసరావు, జలుమూరు ఎస్ఐ అశోక్ బాబులు వంశధార నది ఘాట్‌లను సందర్శించి భద్రతా ఏర్పాట్లు, రవాణా సదుపాయాలను పరిశీలించారు.అంతకముందు బాలియాత్ర కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి యాత్రా ఏర్పాట్లపై సూచనలు అందించారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు డాక్టర్ జీవితేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణనాయుడు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఏడుకొండలు, ఆలయ అర్చకులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ పాల్గొన్నారు. అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో యాత్రను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు.




## వసతిగృహాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించండి

**-ఆదివాసీ గిరిజన సంఘ కార్యదర్శి అప్పన్న**

**మెళియాపుట్టి, నవంబరు 5(వార్త):** అరకొరగా ఉన్న వసతి గృహాలలో మౌలిక సౌకర్యాలు కల్పించే దశగా ఆయా అధికారులు చర్యలు చేపట్టాలని, మెళియాపుట్టి మండలం బందపల్లి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల పిల్లలతో ఉపాధ్యాయిని కాళ్ళు నొక్కించుకుంటున్న ఘటన పై సమగ్రమైన దర్యాప్తు జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు బందపల్లి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతునే హాస్టల్లో సరైన మౌలిక సౌకార్యాలు, తగిన సిబ్బంది లేకపోవడం అన్యాయమని, ప్రధానంగా ప్రహారిగోడ ఇంకా నిర్మాణం పెండింగ్ లోనే ఉందని, దోమతెరలు ఇవ్వక పోవడం, పూర్తిస్థాయిలో ఏ.ఎన్.ఎమ్ లేకపోవడం, టీచర్ గా ఉన్న వాళ్ళే వార్డెన్ గా పనిచేయాల్సి వస్తోందని, 3,4,5 తరగతులకు భోదించుటకు ఎస్జీటీ పోస్ట్ ఖాళీగానే ఉన్నాయని, స్కూల్ ఆవరణలో స్తంభాలకు లైట్లు వేయాలని, తదితర సమస్యలపై అధికారులు దృష్టి సారించి శాశ్వత ప్రాతిపదికన వాటి పరిష్కారానికి కృషి చేయాలని అలా కాకుంటే ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ సందర్శనలో ఆయనతోపాటు ఆరిక మన్మధరావు, సవర భాస్కరరావు, బత్తాడసింగి గవరయ్య జిల్లా కమిటీ సభ్యులున్నారు.




## సామూహిక కార్తీక దీపారాధన



**ఇచ్ఛాపురం, నవంబరు 5(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి 22 వ వార్డు లో సామూహిక కార్తీక దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వి కే పేట కొత్త వీధిలో గల ఆంజనేయ స్వామి విగ్రహం ఎదుట దీపారాధన నిర్వహించారు. త్రిచులం,ఓం కారం స్వస్తిక్ శివలింగం ఆకృతిలో దీపారాధన చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 1116 ద్వీపాలు వెలిగించి అలంకరించారు. ఈ కార్యక్రమన్ని రిటైర్డ్ ప్రిన్సిపల్ నిత్యానంద పట్నాయక్ ప్రారంభించారు. 22 వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి అశోక్ కుమార్ పండా మంత్రోచ్ఛారణ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కొత్త వీధి యువత వెంకీ, చిట్టి , లింగ, జగబంధు, పెట్రోల్ శంకర్, కురేషు, కళ్యాణి, శేఖర్ రెడ్డి, చరణ్, హేమ కుమార్, ఉపాధ్యాయులు వాసంతి, నరేంద్ర, అనూష, శైలజ, కృష్ణచంద్ర తో పాటు వీధి పెద్ద కాళ్ల అర్జునుడు పాల్గొన్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546